క్లుప్తంగా

మంత్రులను సన్మానించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



మంత్రి వాకిటి శ్రీహరిని సన్మానించి పుష్ప గుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్: నూతన మంత్రులుగా బాధ్యతలు చేపట్టిన మంత్రులను ఖేడ్ ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పశుసంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్‌లను సోమవారం హైదరాబాదు సచివాలయంలో ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఖేడ్ నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు.

స్ఫూర్తినిచ్చేలా వాల్ పెయింటింగ్స్



ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ గోడపై వేస్తున్న చిత్రాలు

నారాయణఖేడ్: ఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్, బస్ స్టాప్‌లు, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సంబంధించిన ప్రహరీ గోడలపై ప్రజలకు వివిధ అంశాలపై స్ఫూర్తినిచ్చేలా చిత్రాలతో వాల్ పెయింటింగ్ చేయించారు. ఎడ్ల బజార్‌లో మురుగు కాల్వల్లోని మురుగును తొలగించారు. దోమల నివారణకు యాంటీలార్వా ద్రావణాన్ని పిచికారీ చేశారు. హైదరాబాద్ రోడ్డు పక్కల దట్టంగా పెరిగిన పొదలు, పిచ్చిమొక్కలను జేసీబీతో తొలగించారు. ఆయా పనులను శానిటరీ విభాగం అధికారి శ్రీనివాస్ పర్యవేక్షించారు.

విద్యార్థులకు సామగ్రి వితరణ



నోట్‌బుక్స్ అందుకున్న విద్యార్థులు

నారాయణఖేడ్: మండలంలోని రుద్రారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు హైదరాబాద్‌లోని శ్రీవేదజనని వైదిక, ఆధ్యాత్మిక సేవాసంస్థ వ్యవస్థాపకుడు బ్రహ్మశ్రీ ప్రశాంత్ శర్మ సోమవారం నోట్ బుక్స్, క్రీడ, సామగ్రిని అందజేశారు. ప్రభుత్వ బడుల్లో చదివే పేద విద్యార్థులకు తనవంతు సహాయం చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ప్రశాంత్ శర్మతోపాటు చంద్రశేఖర్ ఆచార్యకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపీని కలిసిన వీరశైవ లింగాయత్‌లు

సదాశివపేట(సంగారెడ్డి): వీరశైవ లింగాయత్‌లను ఓబీసీలో చేర్చేందుకు కృషి చేయాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణను సదాశివపేట ఎడ్లబజార్ వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులు కోరారు. సోమవారం మహబూబ్‌నగర్‌లో ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసి కోరారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా ఉపాధ్యక్షులు అన్నిశెట్టి జయప్రకాశ్, సదాశివపేట ఎడ్లబజార్ వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షుడు గందిగరాజు, న్యాయవాది వీరమహేందర్ పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

సదాశివపేట(సంగారెడ్డి): మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో సోమవారం అమ్మమాట, అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ కోట ప్రవీణా ఆధ్వర్యంలో వార్డులో ర్యాలీ నిర్వహించారు. సూపర్ వైజర్ మాణెమ్మ అంగన్‌వాడీ కేంద్రంలో సరస్వతి పూజ, చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సంగీత, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

అధిక ఫీజులను అరికట్టాలి

సంగారెడ్డి ఎడ్యుకేషన్: ప్రైవేటు విద్యా సంస్థలలో జరుగుతున్న అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు వినోద్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బీసీ యువజన సంఘం నాయకులు సోమవారం జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లును కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వినోద్‌గౌడ్ మాట్లాడుతూ..ప్రైవేటు పాఠశాలల్లో యథేచ్ఛగా పాఠ్యపుస్తకాలతో పాటు యూనిఫాం విక్రయిస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవటం లేదన్నారు. వినతి పత్రం అందించిన వారిలో నాయకులు రాజు, నవీన్ గౌడ్ పాల్గొన్నారు.

అంతరాయం లేని విద్యుత్ అందిస్తాం

- రూ. 11 కోట్లతో నూతన విద్యుత్ స్తంభాలు
- త్వరలో రెండు నూతన సబ్‌స్టేషన్ల నిర్మాణం
- ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు/పటాన్‌చెరు టౌన్: శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్‌చెరు నియోజకవర్గంలో ప్రజలకు అంతరాయం లేని విద్యుత్ అందించడంలో భాగంగా నూతన సబ్‌స్టేషన్‌లతో పాటు.. రూ. 11 కోట్లతో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో రూ. 2 కోట్లు, ఇస్నాపూర్, కొల్లూరు సబ్ డివిజన్ పరిధిలో రూ. తొమ్మిది కోట్లతో అంచనాలు సిద్ధం చేసినట్లు చెప్పారు. త్వరలోనే సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో చర్చించి నిధులు మంజూరు చేస్తామన్నారు. త్వరలో అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని చక్రపురి కాలనీ, బీరంగూడ గోశాల, రామచంద్రపురం మండల పరిషత్ ఆవరణలో రూ. 15 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్లు ప్రారంభించనున్నట్లు వివరించారు. సమావేశంలో పటాన్‌చెరు డిఈ భాస్కర్, ఏడీఈలు తులసీరాం, సంజీవ్, దుర్గాప్రసాద్, నాగరాజు, మాధవరావు, ఏఈలు పాల్గొన్నారు.

ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

పటాన్‌చెరు నియోజకవర్గ కేంద్రాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని జూనియర్, డిగ్రీ కళాశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనాలను పరిశీలించి మాట్లాడారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల భవనంలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో ఏడు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన 15 అదనపు తరగతి గదులు పూర్తయ్యాయని, అతి త్వరలో వాటిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇటీవల పటాన్‌చెరుకు మంజూరైన పాలిటెక్నిక్ కళాశాలకు శాశ్వత ప్రాతిపదికన తోషిబా కంపెనీ సహకారంతో 14 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆధునిక వసతులతో భవనం నిర్మించేందుకు ప్రతిపాదన సిద్ధం చేశామని చెప్పారు.

మంత్రిని కలిసిన పీసీసీ ప్రధాన కార్యదర్శులు





దామోదరకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పీసీసీ ప్రధాన కార్యదర్శులు బాలమురళీకృష్ణ, అనంత కిషన్

పటాన్‌చెరు టౌన్/సంగారెడ్డి జోన్/సంగారెడ్డి: ఇటీవల రాష్ట్ర టీపీసీసీ టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా నియమితులైన పట్లోళ్ల సంగమేశ్వర్, ప్రధాన కార్యదర్శులు బాలమురళీకృష్ణ, తోపాజీ అనంత కిషన్ సోమవారం హైదరాబాద్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, సన్మానించారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలకు ఉపాధ్యాయుడి నియామకం

సాక్షి ఎఫెక్ట్..

హత్నూర(సంగారెడ్డి): సాక్షి దినపత్రికలో ఈనెల 13వ తేదీన 'ఉపాధ్యాయుడు లేక ఏడాదిగా మూత' కథనంపై జిల్లా అధికారులు స్పందించారు. మండల కేంద్రమైన హత్నూర ఉర్దూ మీడియం పాఠశాలకు ఉపాధ్యాయుడిని నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. స్వయంగా ఎంఈఓ వెంకట్ నరసింహ గౌడ్ ఉపాధ్యాయుడిని తీసుకొని సోమవారం సాయంత్రం పాఠశాలకు వచ్చి పరిశీలించారు. ఉర్దూ మీడియం చదివే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా సమస్యను పరిష్కరించిన సాక్షి దినపత్రికకు మైనార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.



ఉపాధ్యాయుడు, ఎంఈఓ వెంకట్ నరసింహ గౌడ్ తదితరులు

షరతులు లేకుండా ఇళ్లు కేటాయించాలి



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నారాయణఖేడ్: ఎలాంటి షరతులు విధించకుండా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఎం ఖేడ్ ప్రాంత కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నాయకులతో కలిసి ఖేడ్ డిప్యూటీ తహసీల్దార్ రాజుపటేల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 గజాల్లోనే కట్టుకోవాలని నిబంధన విధించడంతో సరిపోని కారణంగా చాలామంది నిర్మించుకునే పరిస్థితి లేదన్నారు. ఇంటి స్థల విస్తీర్ణంతో సంబంధం లేకుండా ఇల్లు నిర్మించుకున్న అర్హులందరికీ బిల్లులు చెల్లించాలన్నారు. అలా అయితేనే పేదల సొంతింటి కల నెరవేరుతుందన్నారు. నాయకులు నర్సిహులు, రఘు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ కొల్లూరు పరిధిలోని లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం కొల్లూరు ఇన్‌స్పెక్టర్ రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. 1984లో వందలాది మంది కలిసి ప్లాట్‌లు కొనుగోలు చేశామని తెలిపారు. రింగ్‌రోడ్డు వచ్చి, భూములు విలువ పెరగడంతో కొంత మంది కన్ను తమ ప్లాట్‌పై పడ్డాయని తెలిపారు. తమను తమ ప్లాట్‌లలోకి రానివ్వకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు సత్తయ్య, గిరిజారాణి, భారతి, శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐకి వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

సంక్షిప్త వార్తలు

◆ స్వచ్ఛతపై అవగాహన అవసరం

జిన్నారం (పటాన్‌చెరు): బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సోమవారం కొనసాగిన ప్రత్యేక అధికారి రాజేష్ పరిశీలించారు. కార్యాలయం ఎదుట ఏర్పాటు చేయనున్న చెట్ల తొట్టిలను పరిశీలించారు. అనంతరం బతుకమ్మ ఘాట్ వద్ద అమృత్ 2.0 మహిళ ట్రీ ప్లాంటేషన్, అధికారులతో కలిసి పార్కులో చెట్లు నాటారు. మల్లన్న బస్తీలో ఓపెన్ నాలాలో శుభ్రత పనులను తనిఖీ చేశారు. స్వచ్ఛత ఆరోగ్యం పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేలా ప్రణాళిక కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మేనేజర్ మల్లికార్జున స్వామి, ఆర్ఓ నర్సింలు, ఏఈ కిష్టయ్య, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

◆ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): డివిజన్ పరిధిలో నెలకొన్న ప్రజా సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని కార్పొరేటర్ పుష్ప అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని అశోక్‌నగర్, జ్యోతినగర్ మధ్యలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అశోక్‌నగర్‌లో పలు చోట్ల డ్రైనేజీ సమస్య ఉన్నట్లు కాలనీవాసులు తన దృష్టికి తీసుకుని వచ్చారని వివరించారు. త్వరలో సమస్యను పరిష్కారిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శేషరెడ్డి, కాలనీవాసులు కలీం, ప్రమోద్ గౌడ్, పవన్, పాండు, రంగాచారి, వసంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

సంగారెడ్డి టౌన్: మండలంలోని ఫసల్వాది గ్రామంలో హెచ్ఎండీఏ లే అవుట్‌లో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం అందించాలని సదరు గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం సంగారెడ్డి తహసీల్దార్ జయరాంకు వినతి పత్రం అందజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ...గ్రామంలోని దళిత రైతులు భూములు సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నారని ఆ భూములు కోల్పోతే వారికి జీవనాధారం ఉండదన్నారు. అందుకే వారికి నష్టపరిహారం అందించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు హరిప్రసాద్ ముదిరాజ్, కృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అదనపు డీఆర్డీఓగా బాధ్యతల స్వీకరణ

సంగారెడ్డి టౌన్: జిల్లాలో అదనపు డీఆర్డీఓగా సూర్యారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సూర్యారావు మాట్లాడుతూ..జిల్లాలో మహిళా సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం సూర్యారావును సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఇక్కడ విధులు నిర్వహించిన జంగారెడ్డి బదిలీపై యాదాద్రి భువనగిరి జిల్లాకు వెళ్లిన సంగతి తెలిసిందే.

కలెక్టర్‌ను కలిసిన బీసీ సంఘం నాయకులు



కలెక్టర్‌కు పుస్తకం అందిస్తున్న బీసీ సంఘం నాయకులు

సంగారెడ్డి: జిల్లా నూతన కలెక్టర్ ప్రావీణ్యను సోమవారం బీసీ యువజన సంఘం నేతలు కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కన్వీనర్ గోరగంటి రమేశ్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు ఆమెకు పుసకాన్ని అందజేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నియోజకవర్గం అధ్యక్షుడు బాలు, విద్యార్థులు సంఘం అధ్యక్షుడు జగదీశ్, కార్తీక్ పాల్గొన్నారు.

మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన నీలం మధు



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నీలం

పటాన్‌చెరు టౌన్: నూతన మంత్రిగా ఇటీవల ప్రమాణస్వీకారం చేసిన పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని నీలం మధు సోమవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక న్యాయాన్ని అమలు చేస్తూ అన్నివర్గాలకు ప్రాధాన్యం కల్పిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కలిసికట్టుగా పనిచేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని చర్చించుకున్నారు.

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోండి

వట్‌పల్లి(అందోల్): రైతులు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండలంలోని రైతులు కొత్తగా భూమి కొనుగోలు చేసినా, పేర్లు మార్పిడి చేసుకున్నవారందరూ రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 20 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. పట్టాపాస్ బుక్, ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్‌బుక్, జిరాక్స్ పత్రాలను అందజేయాలన్నారు. బ్యాంకు అకౌంట్ మార్చుకోవడానికి అవకాశం కూడా ఉందన్నారు.

కొత్త పాస్‌బుక్ పొందిన వారికీ రైతు భరోసా

సదాశివపేట(సంగారెడ్డి): కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం పొందిన రైతులకు కూడా 2025-26 వర్షాకాలంలో రైతు భరోసా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మండల వ్యవసాయ అధికారి రమేశ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20వ తేదీలోగా కొత్త పాస్‌బుక్ దారులు దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. పట్టదారు పాస్ పుస్తకం లేదా డిజిటల్ సంతకం జిరాక్స్, ఆధార్‌కార్డు, బ్యాంక్ సేవింగ్ అకౌంట్ జిరాక్సులతోపాటు పూర్తిగా నింపిన దరఖాస్తును మండల వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

రైతు సంక్షేమమే లక్ష్యం

వట్‌పల్లి(అందోల్): రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాయికోడ్ ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్‌రావు అన్నారు. సోమవారం వట్‌పల్లి, మర్వెల్లి రైతువేదిక భవనాల్లో రైతునేస్తం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాగులో రైతులకు సలహాలు, సూచనలు అందించేందుకు ప్రభుత్వం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వినోద్‌గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వినయ్‌గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్‌పాటిల్, ఏఎంసీ డైరెక్టర్ దిగంబర్‌రావు, మాజీ సర్పంచ్ సంగారెడ్డి, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు ఖాజా, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, ప్రవీణ్‌గౌడ్ పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ వీక్షించిన రైతులు

నారాయణఖేడ్: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌ను నిజాంపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికతోపాటు నాగల్‌గిద్ద, కరస్‌గుత్తి రైతు వేదికల్లో రైతులు తిలకించారు. ఏడీఏ నూతన్ కుమార్, ఎంపీడీవో సంగ్రాం, నిజాంపేట ఏవో ఆసియా, క్లస్టర్ వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, నాగల్‌గిద్ద ఏవో ప్రవీణ్‌చారి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, నాయకులు రాధాకృష్ణ, లింగారెడ్డి, రఘుపతిరెడ్డి, కృష్ణ, నర్సింహులు, రైతులు లాలయ్య, శ్రీనివాస్‌రావు, సాయిలు, లక్ష్మయ్య, అంబదాస్‌లు పాల్గొన్నారు.



నారాయణఖేడ్: వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న నిజాంపేట్ రైతులు

రైతు నేస్తం సద్వినియోగం చేసుకోవాలి

సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి

జహీరాబాద్: పంటల సాగు, వాటి యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించేందుకే రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోందని సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డి తెలిపారు. సోమవారం జహీరాబాద్ మండలం రంజోల్‌లోని రైతు వేదికలో వీడియోకాన్ఫరెన్స్ సదుపాయాన్ని ప్రారంభించి, రైతు నేస్తం కార్యక్రమాన్ని వీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన ప్రసంగాన్ని రైతు వేదికలో రైతులు వీక్షించారు. ఈ సందర్భంగా గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమాలను రైతులు వీక్షించేందుకు వీలుగా ప్రభుత్వం సదుపాయాలను కల్పించిందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏడీఏ భిక్షపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిచరణ్, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఏఓ లావణ్య, ఉద్యాన అధికారి పండరి, ఏఈఓలు ప్రదీప్‌కుమార్, ప్రవీణ్, శివప్రియ, వీరేందర్, స్రవంతి, మాజీ వైస్ ఎంపీపీ వి.రాములు, కాంగ్రెస్ నాయకులు పి.నర్సింహారెడ్డి, నరేష్‌గౌడ్, భీమాశంకర్, శ్రీకాంత్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, సంజీవరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఇమామ్ పటేల్, రైతులు పాల్గొన్నారు.



సీఎం ప్రసంగాన్ని వీక్షిస్తున్న సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, రైతులు

సర్కారీ బడుల్లోనే నాణ్యమైన విద్య

సీఎంవో వెంకటేశం

సదాశివపేట(సంగారెడ్డి): ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతోందని విద్యాశాఖ జిల్లా చీఫ్ మానిటరింగ్ ఆఫీసర్(సీఎంవో) వెంకటేశం పేర్కొన్నారు. మండలంలోని నందికంది ప్రభుత్వ పాఠశాలను సోమవారం సందర్శించి ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థులకు మెరుగైన వసతులు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఉపాధ్యాయులు చెప్పేది వింటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ శంకర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



బోధనతీరుపై ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న సీఎంవో వెంకటేశం

పిల్లలందరిని బడిలో చేర్పించాలి

జిల్లా పరిశీలన అధికారి వెంకటేశం

మునిపల్లి(అందోల్): పిల్లలందరిని బడిలో చేర్పించాలని (సీఎంఓ) జిల్లా పరిశీలన అధికారి వెంకటేశం ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం మండలంలోని మునిపల్లి ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. బడిబాట కార్యక్రమంలో ఇప్పటి వరకు మండలంలోని ఆయా పాఠశాలలో ఎంతమంది చేరారు? ఇంకా ఎంత మంది పిల్లలు బడిలో చేరాల్సి ఉందనే వివరాలను ఉపాధ్యాయులనడిగి తెలుసుకున్నారు. అన్ని పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం నిర్వహించాలన్నారు. బడిబాట కార్యక్రమంలో సూచించిన అంశాలన్నింటినీ ఏ రోజుకారోజు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ భీం సింగ్, ప్రదానోపాధ్యాయులు అశోక్‌కుమార్, మధురిమ, కవిత, అరుణాకుమారి, చంద్రమౌళి, బస్వరాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో చదివిస్తున్న సీఎంఓ వెంకటేశం

'నిజాంపూర్' పాఠశాలలో అక్షరాభ్యాసం



విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న హెచ్ఎం రామకృష్ణ


సదాశివపేట (సంగారెడ్డి): మండలంలోని నిజాంపూర్(కే) ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు. అనంతరం తల్లిదండ్రులకు బడి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రామకృష్ణ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన ఉంటుందని,తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత,నవనీత,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

'నందికంది' అంగన్‌వాడీలో..

సదాశివపేట మండలంలోని నందికంది అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం నూతనంగా చేరిన చిన్నారులకు ఆ కేంద్రం టీచర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారుల చేత అక్షరాలను దిద్దించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలకు పంపి డబ్బులు వృథా చేసుకోకుండా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలకే తమ పిల్లల్ని పంపించాలన్నారు.

చదువుపై ఆసక్తి పెంచేలా బోధన

రాయికోడ్(అందోల్): ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలకు చదువుపై ఆసక్తిని పెంచేలా విద్యాబోధన కొనసాగుతుందని రాయికోడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసి నుమెరసి)లో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించారు. పిల్లలచే పఠన కృత్యాల సిద్ధం చేయించి నృత్యాలు నేర్పారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. కథలు, ఆటాపాటలు పిల్లలకు నేర్పుతూ చదువుపై ఆసక్తిని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తారన్నారు. ఈ నెల 19 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రులు విధిగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్ ,ఉపాధ్యాయులు తులసి, శ్రావణి, యాదవులు, సల్మా , వివిధ తరగతుల విద్యార్థులు ఉన్నారు.



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు